క్లుప్తంగా

బోనమెత్తిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బోనమెత్తారు. సోమవారం రాత్రి పోచమ్మతల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సోమేశ్వరాలయంలో ఎమ్మెల్యే అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవిరాజు, సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ రాధికకుమార్‌గౌడ్, ఉప సర్పంచ్ జీవన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు చంద్రం, నాయకులు లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధిరామ్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రతీ ఒక్కరు భక్తిమార్గంలో నడవాలి



రామలింగేశ్వర ఆలయంలో మాధవానంద సరస్వతీ

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ ఒక్కరికి దైవభక్తి ఉండాలని, భక్తి మార్గంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాధవానంద సరస్వతీ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని చండూర్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అర్చకుడు మురళీధర్ శర్మ పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం రామంతాపూర్‌తండా గ్రామానికి చెందిన చవాన్ కమలమ్మ గతేడాది ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. మృతురాలు బీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ తరఫున రూ.2లక్షల ఇన్సూరెన్స్ మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సర్పంచ్ ఫకీరాతో కలిసి కమలమ్మ కుమారుడు చవాన్ ఫకీరాకు అందజేశారు.

మిర్జాపల్లి సబ్‌స్టేషన్ పనులకు నిధులు మంజూరు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 132కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రూ.1,82,74,850 నిధులు మంజూరు అయినట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మిర్జాపల్లి గ్రామంలో మధ్యలో నిలిచిపోయిన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు వివరించారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, సీఎండీ రఘురామ్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా శేఖర్

రామాయంపేట(మెదక్): బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా రామాయంపేటకు చెందిన చింతల శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. తనను సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు శేఖర్, జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాంతో పాటు కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



చింతల శేఖర్

నాసిరకంతోనే కాల్వకు గండి

రామాయంపేట(మెదక్): కాల్వ నిర్మాణం నాసిరకంగా ఉండడంతోనే గండి పడిందని టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు ఆరోపించారు. మండలంలోని రాయిలాపూర్ శివారులో తెగిన కాల్వను, దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఘటనకు కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. ఆయనతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్యాంరెడ్డి, నాయకులు అల్లాడి వెంకటేశ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్‌లో పని చేస్తున్న జర్నలిస్టులందరికి త్వరలో ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. నర్సాపూర్‌కు చెందిన జర్నలిస్టులు భిక్షపతి, భిక్షపతిచారి, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సుధాకర్, శ్రీనివాస్, రాజుగౌడ్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. నాయకులు అశోక్‌గౌడ్, భిక్షపతి, రాంచందర్ తదితరులు ఉన్నారు.

అధికారులు సమాచారం ఇవ్వడం లేదు

నిజాంపేట మండల సర్వసభ్య సమావేశంలో నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ సిద్ధరాంలు, ప్రధాన ద్వారానికి అడ్డుగా నేలపై కూర్చున్న ఎంపీటీసీ రాజిరెడ్డి



రామాయంపేట, నిజాంపేట(మెదక్): అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తూ సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి నిరసన వ్యక్తం చేసి, నేలపై బైఠాయించారు. ఎంపీపీ సిద్ధరాంలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 19న నార్లాపూర్‌లో నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమావేశానికి తనకు అధికారులు సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. అనంతరం కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట కూర్చొని బైఠాయించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సతీశ్ మాట్లాడుతూ.. మండల పరిధిలో అర్హులైన వారు 9605 మందికి గాను 9557 మంది రైతులకు రైతుబంధు నిధులు వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. ఈ సీజన్‌లో ఎరువుల ఇబ్బందులు లేకుండా 110 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తహసీల్దార్ గంగాప్రసాద్ మాట్లాడుతూ.. మండలానికి సంబంధించి 8156 రేషన్ కార్డులుండగా, బియ్యం పంపిణీ చేస్తామన్నారు. పాస్‌బుక్కులో తప్పులు దొర్లితే ధరణిలో సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. ఎంపీపీ సిద్ధరాంలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతు శ్రేయస్సుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమరసేనారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం



రామాయంపేట(మెదక్): కంటి అద్దాలు పెడుతున్న మున్సిపల్ కౌన్సిలర్ రాధాభవానీ

రామాయంపేట(మెదక్): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ రాధాభవానీ తన కళ్లను పరీక్ష చేయించుకున్నారు. స్థానిక సహకార సంఘం చైర్మన్ చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు దేమె యాదగిరి, నాగరాజు, అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గంగాధర్, నాయకులు క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రావణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కంటి వెలుగు వైద్యశిబిరం పేదలకు వరమని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. మండలం వెల్మకన్నలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో సర్పంచ్ కాజీపేట రాజేందర్ ,ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్ గుప్తా, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, డాక్టర్ రమేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): కంటి వైద్య పరీక్షలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం, రంగంపేట వైద్యాధికారులు రమేశ్, హర్షిత సోమవారం వేర్వేరు ప్రకటనలో కోరారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు సాయిసౌమ్య, సంధ్య, సర్పంచ్ ఫణిశశాంక్‌శర్మ, మండల కోప్షన్ మెంబర్ లాయక్, ఎంపీటీసీ లక్ష్మి, ఉప సర్పంచ్ సత్యనారాయణ ఉన్నారు.

పెద్ద శంకరంపేట(మెదక్): మండల కేంద్రం పెద్దశంకరంపేటలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రత్యేక అధికారి రాజేష్ సోమవారం పరిశీలించారు. వైద్యాధికారి సారిక,హెల్త్ అసిస్టెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



పథకాలను వివరిస్తున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాల్లో బూత్ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు విఠల్, నారాయణ్‌ఖేడ్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామ శక్తి కేంద్రంలో నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, మాజీ సర్పంచ్ కాశీరం, ఓబీసీ మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మెదక్‌జోన్: పోలీసుల చిత్రహింసలకు గురై మృతి చెందిన ఖదీర్ కుటుంబానికి చిన్నశంకరంపేట ఎంపీపీ భాగ్యలక్ష్మి సోమవారం రూ. 11 వేల ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ నేతలతో కలిసి ఆమె మృదిడి భార్య సిద్దేశ్వరిని పరామర్శించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత గోపాల్‌రెడ్డి, హవేలీఘనపురం మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అక్బర్, కాంగ్రెస్ నేతలు షేక్ సల్మాన్, వార్డ్ మెంబర్ రాజు, గల్‌రెడ్డి, కుమార్ యూత్ ప్రెసిడెంట్, ఘనపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీశైలం, పూర్కాన్, ఆమెర్, నసీర్ ఉన్నారు.

అన్నదానం

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని గోకర్ణేశ్వర శివాలయంలో సీఆర్‌పీ సంతోష్ కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యామరావ్ కులకర్ణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు శివాజీ విగ్రహావిష్కరణ

మెదక్‌జోన్: పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో మంగళవారం వీర శివాజీ విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డితో పాటు మాలానంద స్వామి భారతి వస్తునట్లు చెప్పారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు మాయ శంకర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైభవంగా ఉమామహేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో ఎమ్మెల్సీ, నాయకులు

మర్కూక్(గజ్వేల్): బీఆర్‌ఎస్ హయాంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ ఉమామహేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. కల్యాణానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారికి సర్పంచ్ లక్ష్మీరాములు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పురాతన ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

బగలాముఖి ఆలయంలో మహామంత్ర హోమం



హోమం చేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకంతో పాటు మహామంత్ర హోమం నిర్వహించారు. ఆలయ నిర్మాణం అనంతరం మొదటి అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన పూజ మహోత్సవంలో వివిధ ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు బగలాముఖిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు పురుషోత్తమశర్మ, ఆలయ అర్చకుడు సంతోష్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అంజన్నకు ప్రత్యేక పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామిని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సోమవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్సీకి ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సాయం అందజేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, అర్చకులు ప్రభుశర్మ, దేవిశ్రీ తదితరులు ఉన్నారు.

◆ అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ గర్భిణీకి సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ నాగరాణి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులు సూచనల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, మహిళల సమక్షంలో గర్భిణికి సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమాదేవి, మహిళలు పాల్గొన్నారు.

◆ మొక్కలు నాటిన జిల్లా విద్యాధికారి

చేగుంట(తూప్రాన్): జిల్లా విద్యాధికారి రమేశ్ సోమవారం వల్లభాపూర్ పాఠశాలను సందర్శించారు. తన పుట్టిన రోజు సందర్భంగా వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసిఆయన మొక్కలు నాటారు. అనంతరం మొక్కలను సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు సమత, తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

◆ ఘనంగా స్వయం పరిపాలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని హెచ్‌ఎం బోయిని కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా నవ్యశ్రీ, డీఈఓగా సీహెచ్ శ్రావణి, ఎంఈఓగా నందకిషోర్, హెచ్‌ఎంగా సూర్యతేజ, ఉపాధ్యాయులుగా సౌమ్య, రవళి, శరణ్య, అక్షిత, అక్షయ, ఉదయ్‌కిరణ్, నితీష్, రామకృష్ణ, లక్ష్మన్ విధులు నిర్వర్తించారు. హెచ్‌ఎం బోయిని కృష్ణ, ఉపాధ్యాయులు అంజలి, వసంత పర్యవేక్షించి, ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శేఖులు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

◆ సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తూప్రాన్: మండలంలోని నర్సంపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సీసీ నిర్మాణం పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కె.సత్యనారాయణ సోమవారం పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ మహారుద్ర హోమం

చిన్నశంకరంపేట(మెదక్): మండంలోని రుద్రారం గ్రామంలోని కామేశ్వరీ సమేత శ్రీసంగమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మహారుద్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు మధు, నర్సింలు, ప్రణయ్, రాజు, నవీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నాయకులు, అధికారులు

ప్రభుత్వ భూములు కాపాడుతాం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్‌లో ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... పట్టణానికి చెందిన ముస్లింలు క్యాంపు కార్యాలయానికి వచ్చి తమ ఈద్గా, స్మశాన వాటిక భూమిని ఆక్రమించి, పలువురు వ్యాపార డబ్బాలు నిర్మిస్తున్నారని, తమ భూమిని కాపాడాలని వారు కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించారు. పట్టణంలోని ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకుంటే వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. పలుకుబడి కల్గిన వ్యక్తులు, రాజకీయ నాయకులు ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సదరు భూమిని వెంటనే స్వాధీనం చేసుకుంటామని, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, అశోక్‌గౌడ్, హబీబ్‌ఖాన్, భిక్షపతి, రాంచందర్, మైనారిటీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

‘రుణాల పంపిణీ పూర్తి చేయాలి’



మాట్లాడుతున్న ఏపీఎం సంగమేశ్వర్

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెలాఖరు వరకు లక్ష్యం మేరకు డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణీని పూర్తి చేయాలని ఏపీఎం సంగమేశ్వర్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. మండలంలో బ్యాంక్ ద్వారా రూ. 31.49కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.4.80కోట్లు రుణాలు లక్ష్యంగా నిర్ణయించమన్నారు. కాగా ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల డ్వాక్రా మహిళలకు బ్యాంక్ ద్వారా రూ. 26కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ 3.16కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. మండలంలోని దేవులపల్లి, కొట్టాల, కూకుట్లపల్లి, వెంకట్రావ్‌పేట గ్రామాల్లో మొండిబకాయిలు ఉన్నయని, త్వరగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్ శశికళ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామంలో సోమవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శశికళ మాట్లాడుతూ.. బాలల హక్కులైన జీవించేహక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కుల గురించి తెలియజేశారు. పై హక్కులతో పాటు, ప్రమాదకరస్థితిలో ఉన్న బాలలను కాపాడటమే బాలల పరిరక్షణ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్య వివాహాలు, శిశు విక్రయాలు, బాలకార్మిక వ్యవస్థ, బాలబాలికలపై జరుగుతున్న హింస తదితర వాటిని జరగకుండా పరిరక్షణ కమిటీ కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర, కార్యదర్శి నాగరాజు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తారాసింగ్, నాయకులు సంగగౌడ్, ఎంకే, విఠల్, గోపాల్‌రావు, ఎంసీ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



తునికిగేట్ వద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల రాస్తారోకో

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిగేట్ వద్ద గల ప్రభుత్వ భూమిని అక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు రాస్తారోకో చేశారు. సోమవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, నర్సాపూర్ కౌన్సిలర్ రాజేందర్ బీజేపీ నాయకులు 765డీ జాతీయ రహదారి తునికిగేట్ వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి పక్కన 245/7 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమి ఉండగా కొందరు నాయకుల అండదండలతో అక్రమించుకుంటున్నారని తెలిపారు. వేరే సర్వేనంబర్‌లో కొనుగోలు చేసి విలువైన ప్రభుత్వ భూమిలో హద్దులు చూపిస్తు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. 245 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో తునికి గ్రామస్తులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా.. చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు స్పందించి, భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు. తహసీల్దార్ కమలాద్రి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు రాజు, రమేశ్, మొగులయ్య, సురేశ్, సతీష్, వెంకటేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి వార్షికోత్సవం



మల్లన్న దేవాలయం వద్ద భక్తులు



నర్సాపూర్ రూరల్: పెద్దచింతకుంటలో ..



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో మల్లికార్జునస్వామి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న కల్యాణం నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో భక్తులు నడిచి తమ మొక్కులు తీర్చుకున్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ సోమవారం సాయంత్రం మాధవానంద సరస్వతీస్వామి వారి పాదుకాపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆమె వెంట మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, కౌన్సిలర్ జయరాజ్, హవేలిఘనపూర్ మండలాధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అశోక్, లింగారెడ్డి, మధు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంటలో రెండు రోజులుగా జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా పాచిబండ్లను ఊరేగించారు. పెద్దచింతకుంటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని మల్లన్న జాతరల్లో భాగంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మల్లన్న దర్శనం చేసుకున్న ఎమ్మెల్యేను ఉత్సవకమిటీ సభ్యులు గొంగడితో సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములు, నాయకులు స్వామి, నాగరాజు, నవీన్, సతీష్‌గౌడ్, వంశీ, స్వామి, భూపాల్ బీజేపీ మండలాధ్యక్షుడు చింతల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గుండ్లపల్లి, పెద్దగొట్టిముక్ల గ్రామాల్లో సోమవారం మల్లన్న జాతర కనుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు, నిర్వాహకులు మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అగ్నిగుండం, కల్యాణోత్సవం, బండ్లు, బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు చేశారు. గుండ్లపల్లిలో మల్లన్న ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ మహేష్ గుప్తా రూ.51 వేల విరాళం ప్రకటించారు. పెద్దగొట్టిముక్ల ఆలయం వద్ద బోరుబావి తవ్వకానికి హామీ ఇచ్చారు.అలాగే ఈ పూజల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు శ్రీనివాస్‌యాదవ్, చంద్రకళ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, ఎంపీటీసీ సులోచనధర్మారెడ్డి, న్యాయవాది హన్మంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణయ్య, మురళీధర్‌రెడ్డి, నవీన్, యాదవ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో చండూర్ గ్రామంలో జరుగుతున్న రామలింగేశ్వర స్వామి ఉత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరయ్యారు. సోమవారం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన రథానికి పూజలు నిర్వహించి, రథాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పరశురాంరెడ్డి, దుర్గారెడ్డి, జగన్‌రెడ్డి, ఎంసీ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.